సాక్షి సూర్యాపేట

మంగళవారం ॥ 30 ॥ ఏప్రిల్ ॥ 2024



గుప్తనిధుల కోసం..
ఫణిగిరి బౌద్ధక్షేత్రం పక్కనే ఉన్న ఆలయం వద్ద గుప్తనిధుల కోసం తవ్వకాలకు ప్రయత్నించారు. - 8లో



ఏటీఎంలలో చోరీకి యత్నం
కోదాడ మండలం గుడిబండలోని ఏటీఎంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగుడు చోరీకి యత్నించారు. - 8లో

గరిష్ఠం / కనిష్ఠం
42° / 27°

వాతావరణం
ఆకాశం మేఘావృతంగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

న్యూస్‌రీల్

ఏబీవీపీ నాయకుల దాడి ఉన్మాద చర్య



మాట్లాడుతున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : కవులు, రచయితలపై మతోన్మాద ఏబీవీపీ నాయకుల దాడి ఉన్మాద చర్య, అప్రజాస్వామికం అని దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ కోరారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని విక్రమ్ భవనంలో పీవోడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూల ఆధ్వర్యంలో ఏబీవీపీ దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన లౌకిక శక్తుల, రచయితల సమావేశంలో ఏబీవీపీకి చెందిన అరాచకవాదులు జొరబడి వేదికపై ఉన్న నాయకులను దుర్భాషలాడుతూ ఫ్లెక్సీలు, బ్యానర్లు చించి వేసి కవులు, రచయితలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులపై దాడులకు పూనుకోవటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోలీసులు కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిడమర్తి లింగయ్య, సూరం రేణుక, పద్మ, విజయ్ రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు

మే 18లోగా దరఖాస్తు చేసుకోవాలి

భానుపురి (సూర్యాపేట) : అనాథ, పాక్షిక అనాథ, నిరుపేద, తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైన, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు ఎలాంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 2024–2025 సంవత్సరానికి ప్రవేశం పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారిణి వి.వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసి ఆసక్తి గల వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రం (అనాథ బాలిక అయినట్లయితే), కుల ధ్రువీకరణ పత్రం (అనాథ బాలికలకు అవసరం లేదు), ఆదాయ ధ్రువీకరణ పత్రం (అనాథ బాలికలకు అవసరం లేదు), స్టడీ సర్టిఫికెట్, బోనోఫైడ్ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను జతపర్చి మే 18వ తేదీ సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులను జమ్మిగడ్డలోని బాలరక్షా భవన్, మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ కమ్యూనిటీ హాల్‌లో అందించాలని సూచించారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్లు 7901690382, 7901690383లలో సంప్రదించాలని కోరారు.

ప్రజా సమస్యలపై టీజేఎస్ పోరాటం



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ జనసమితి పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్ తెలిపారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ జన సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఐదేళ్లుగా ప్రజలతో మమేకమై అనేక పోరాటాలు చేస్తూ వస్తోందన్నారు. తెలంగాణ అస్తత్వాన్ని కాపాడే పార్టీ టీజేఎస్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, జిల్లా నాయకులు కొల్లు కృష్ణారెడ్డి, వలికి గోవర్ధన్ పాల్గొన్నారు.

శివాలయంలో సంప్రదాయ పూజలు

యాదగిరిగుట్ట రూరల్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం సంప్రదాయ పూజలు కొనసాగాయి. వేకువజామున ప్రధానాలయంలో సుప్రభాత సేవ చేపట్టి స్వామి, అమ్మవారికి అభిషేకం, అర్చనలు చేశారు. ఆలయ ప్రాకార మండపంలో నిత్యకల్యాణం, శ్రీ సుదర్శన నారసింహహోమం తదితర కైంకర్యాలు గావించారు.సాయంత్రం ఉత్సవమూర్తుల జోడు సేవలను ఆలయ మాడవీధిలో ఊరేగించారు. వివిధ విభాగాల ద్వారా రూ. 27,13456 ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.

బరిలో 22 మంది

నల్లగొండ లోక్‌సభ స్థానానికి 2019 కంటే తగ్గిన అభ్యర్థులు

- నామినేషన్లను ఉపసంహరించుకున్న తొమ్మిది మంది
- పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు
- అనుబంధ ఓటరు జాబితా విడుదల



అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తున్న నల్లగొండ కలెక్టర్ హరిచందన, చిత్రంలో ఎన్నికల పరిశీలకుడు, ఎస్పీ

సాక్షి తెలంగాణ ఎలక్షన్ 2024

నల్లగొండ : లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. నల్లగొండ లోక్‌సభ బరిలో 22 మంది అభ్యర్థులు ఉన్నారు. ఈ నెల 18న నామినేషన్ల ప్రక్రియ మొదలు కాగా.. మొత్తం 56 మంది అభ్యర్థులు 114 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలనలో 25 మంది నామినేషన్లు ఎన్నికల నియమావళి ప్రకారం లేకపోవడంతో తిరస్కరణకు గురయ్యాయి. 31 మంది నామినేషన్లు ఆమోదం పొందగా.. వారిలో 9 మంది సోమవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 22 మంది అభ్యర్థులు మే 13న జరిగే పోలింగ్‌లో తలపడనున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. ఓటర్ల అనుబంధ జాబితాను కూడా ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారమే ఎన్నికలు జరగనున్నాయి.

రెండు బ్యాలెట్ యూనిట్లు..
నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో 27 మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. ప్రస్తుతం 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. దీంతో ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక్కో ఈవీఎంకు 2 బ్యాలెట్ యూనిట్లను వాడాల్సి ఉంటుంది. ఒక్కో బ్యాలెట్ యూనిట్‌లో 16 గుర్తులు మాత్రమే ఉంటాయి. అయితే నల్లగొండ పార్లమెంట్‌కు 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున ఒక్కో పోలింగ్ కేంద్రంలో రెండు బ్యాలెట్ యూనిట్లను వాడాల్సి ఉంటుంది. మొదటి బ్యాలెట్ యూనిట్లో వరుసగా 16మంది అభ్యర్థుల పేర్లు, గుర్తులు ఉంటాయి. దానికి అనుబంధంగానే రెండో బ్యాలెట్ యూనిట్ కూడా ఉంటుంది. అందులో మిగతా ఆరుగురి పేర్లు, గుర్తులతో పాటు ఏడో నంబర్‌గా నోటా ఉంటుంది.

నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఓటర్లు ఇలా..

నియోజక వర్గం	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం
దేవరకొండ	1,31,838	1,30,624	18	2,62,480
నాగార్జునసాగర్	1,15,852	1,20,611	21	2,36,484
మిర్యాలగూడ	1,15,773	1,20,544	26	2,36,343
హుజూర్‌నగర్	1,21,956	1,29,471	17	2,51,444
కోదాడ	1,19,172	1,25,997	18	2,45,187
సూర్యాపేట	1,18,949	1,25,154	13	2,44,116
నల్లగొండ	1,21,303	1,28,052	56	2,49,411
మొత్తం	8,44,843	8,80,453	169	17,25,465

భువనగిరిలో 39 మంది

సాక్షి, యాదాద్రి : భువనగిరి లోక్‌సభ స్థానానికి ఈసారి రికార్డు స్థాయిలో అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 61 మంది నామినేషన్లు దాఖలు చేయగా స్క్రూట్నీలో పది తిరస్కరణకు గురయ్యాయి. సోమవారం 12 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. చివరికి 39 మంది బరిలో మిగిలారు. 2009లో జరిగిన ఎన్నికల్లో 15 మంది, 2014లో 13 మంది, 2019లో 13 మంది మాత్రమే పోటీలో ఉన్నారు. ఈ సారి 39 మంది పోటీలో నిలిచారు. పలువురు అభ్యర్థులను ఉపసంహరింపజేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అభ్యర్థుల సంఖ్య 15 మందికి దాటితే రెండో బ్యాలెట్ యూనిట్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం 39 మంది బరిలో ఉండడంతో ప్రతి పోలింగ్ కేంద్రంలో మూడు బ్యాలెట్ యూనిట్లను వినియోగించాల్సి ఉంటుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు, నోటాతో కలిపి 40 గుర్తులు ఉండనున్నాయి. ఈ క్రమంలో అదనంగా మరో 566 బ్యాలెట్ యూనిట్లు అవసరం కానున్నాయి.

- హోరాహోరీగా ఎడ్ల పందేలు



మఠంపల్లిలోని శుభవార్త చర్చి తిరనాళ్లను పురస్కరించుకుని నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందేల్లో సోమవారం బండ లాగుతున్న గిత్తలు

కాంగ్రెస్‌లో చేరికల జోష్..

- బీఆర్‌ఎస్ నుంచి 'హస్తం' గూటికి చేరుతున్న నేతలు
- అసెంబ్లీ ఎన్నికల తరువాత పెరిగిన వలసలు
- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేరికలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం
- తాజాగా గుత్తా తనయుడు అమిత్ చేరిక



దీపాదాస్ మున్షీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న అమిత్‌రెడ్డి, చిత్రంలో గుత్తా కుటుంబ సభ్యులు

సాక్షి ప్రతినిధి, నల్లగొండ : కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరిగింది. ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హస్తం గూటికి చేరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత చేరికలు పెరగడం, తాజాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మరింత మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. తాజాగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డితో పాటు సుఖేందర్‌రెడ్డి తమ్ముడు మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్‌లో చేరికల జోష్ ఊపందుకుంది.

నియోజకవర్గాల వారీగా చేరికలు ఇలా..

- సాగర్ నియోజక వర్గంలో ఐదుగురు మాజీ సర్పంచ్‌లు, పార్టీ నేతలు, ఎంపీపీలు, సింగిల్ విండో చైర్మన్లు ఇటీవల బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు బీఆర్‌ఎస్ పార్టీకి, వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. పెద్దవూర జెడ్పీటీసీ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశారు.
- సూర్యాపేటలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు.
- కోదాడ నియోజక వర్గంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందే బీఆర్‌ఎస్ నుంచి పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం మరికొంత మంది పార్టీలో చేరాలని ప్రయత్నిస్తున్నా.. కాంగ్రెస్‌లో ఉన్న నాయకులు వారి చేరికను వ్యతిరేకిస్తున్నారు.
- తుంగతుర్తి నియోజక వర్గంలో ఇటీవల బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరిగాయి. తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూయతోపాటు ఐదుగురు కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, నాగారం జెడ్పీటీసీ ఇందిర, పలువురు ఎంపీపీలు, సింగిల్ విండో చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరారు. మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు.
- భువనగిరి నియోజక వర్గంలో బీబీనగర్ జెడ్పీటీసీ గోలి ప్రణీత, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరగా.. ఇటీవల పలువురు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు ఆయా మండలాలకు చెందిన నాయకులు, మాజీ సర్పంచ్‌లు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు.
- దేవరకొండ నియోజకవర్గంలో ఎన్నికల ముందు మున్సిపల్ చైర్మన్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరగా ఎన్నికల అనంతరం కొండమల్లేపల్లి మండలంలోని మాజీ సర్పంచ్‌లు.. మాజీ మంత్రి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఇటీవల మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిరెడ్డి కృష్ణారెడ్డితో పాటు పీఏపల్లి మండల పరిధిలోని నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరుతున్నారు.
- హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ నేతలతోపాటు మఠంపల్లి ఎంపీపీ పార్వతి, మాజీ ఎంపీపీ కుంట్ల లక్ష్మితో పాటు పలువురు మాజీ సర్పంచ్‌లు, ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు.
- నకిరేకల్ నియోజకవర్గంలో నకిరేకల్ మున్సిపాలిటీలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు చిట్యాల మండలంలో ఎంపీటీసీలు, కేతేపల్లి మండలంలో మాజీ సర్పంచ్‌లు కట్టంగూరు మండల ప్రస్తుత, మాజీ సర్పంచ్‌లు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల నార్కట్‌పల్లి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.
- ఆలేరు నియోజకవర్గంలో ఇటీవల బీఆర్‌ఎస్‌కు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, నార్మాక్స్ డైరెక్టర్లు కాంగ్రెస్‌లో చేరారు.
- మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు.
- నల్లగొండ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ముందు మున్సిపల్ వైస్ చైర్మన్ సహా పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరగా.. ఆ తర్వాత మరికొంత మంది కౌన్సిలర్లతో పాటు మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు.

- మిర్యాలగూడ నియోజకవర్గంలో పలువురు బీఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరారు. నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ అడవిదేవులపల్లి మండల అధ్యక్షుడు చిన్న రాజయ్య గతంలోనే ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు మొల్కచర్ల మాజీ సర్పంచ్ సూర్యానాయక్ కూడా చేరారు. ఇప్పటికే మున్సిపల్ మాజీ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ సెల్ నాయకులు మదార్‌బాబా, నీటి సంఘం మాజీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని ప్రకటించారు. శనివారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మాజీ చైర్మన్ తిరునగర్ నాగలక్ష్మి, మెరుగు రోశయ్యతో పాటు మరో 11 మంది కౌన్సిలర్లు వార్డు ఇన్‌చార్జిలు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే.

టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు



భువనగిరి : పట్టణంలోని న్యూ డైమెన్షన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మే 1నుంచి 4వ తేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి టెన్నిస్ పోటీల్లో పాల్గొనే జట్ల ఎంపిక పోటీలు సోమవారం నిర్వహించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, ఒడిశా, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి సుమారు 145 మంది బాలబాలికలు హాజరయ్యారు. మంగళవారం కూడా ఎంపిక పోటీలు కొనసాగనున్నాయి. అంతకు ముందు జట్ల ఎంపిక పోటీలను జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు సద్ది వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు దిడ్డి బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి, ఖలీల్, పాండు, వినోద్, పరమేష్, అన్వితారెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ ప్రియాంక



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

హుజూర్‌నగర్ : తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆదేశించారు. నియోజకవర్గంలో తాగు నీటి సమస్య పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై సోమవారం హుజూర్‌నగర్‌లో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మేలో ప్రజలు తాగునీటి సమస్య ఎదుర్కోకుండా ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి సమస్యను తీర్చేందుకు డీఎంఎఫ్ఏ నిధులను మంజూరు చేశామని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అత్యవసరమైతే అద్దె బోర్లను తీసుకొని తాగు నీటిని అందించాలన్నారు. మట్టపల్లి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుంచి 75 హ్యాబిటేషన్లు, చింతలపాలెం మండలం కిష్టాపురం వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుంచి 15 హ్యాబిటేషన్లకు తాగునీటిని అందిస్తున్నామని చెప్పారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, డీపీఓ సురేష్ కుమార్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ వై. శ్రీనివాసరావు, గ్రిడ్ ఈఈ అరుణాకర్‌రెడ్డి, డీఈలు, ఏఈలు, ఎంపీడీఓలుపాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన
అనంతగిరి: అనంతగిరి మండలం శాంతినగర్ శివారులో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సర్వే నంబర్ 608లో కేటాయించిన నాలుగు ఎకరాల స్థలాన్ని అదనపు కలెక్టర్ ప్రియాంక సోమవారం పరిశీలించారు. ప్లాంట్ ఏర్పాటుకు అనుకూలతను పరిశీలించినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ రవి కుమార్, సర్వేయర్ తదితరులు ఉన్నారు.

బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

- ఎస్పీ రాహుల్‌హెగ్డే



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రాహుల్‌హెగ్డే

సూర్యాపేట: పోలీస్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు అందించిన బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని ఎస్పీ రాహుల్‌హెగ్డే సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌డేలో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి మాట్లాడారు. ఎనిమిది ఫిర్యాదులు వచ్చాయని వీటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవ్వరూ కూడా గొడవలు పెట్టుకోవద్దని, గ్రామాల్లో అసత్య సమాచారం ప్రచారం చేయవద్దని, సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఎర్లీ బర్డ్' ఇంటి పన్ను చెల్లింపునకు నేడే ఆఖరు

సూర్యాపేట: ఎర్లీ బర్డ్ స్కీం కింద 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఇంటి పన్నును ఏప్రిల్ 30లోపు చెల్లించిన వారికి పన్నుపై 5శాతం రాయితీ వస్తుందని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటి పన్నును సంబంధిత బిల్ కలెక్టర్లకు లేదా కార్యాలయంలోని కౌంటర్లలో చెల్లించి రశీదు పొందాలని సూచించారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

నేరేడుచర్ల : కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్, పెరిక కుల కార్పొరేషన్ సాధకుడు ముత్తినేని వీరయ్య కోరారు. విజయ సంకల్ప యాత్ర–2లో భాగంగా సోమవారం నేరేడుచర్లలోని ఎస్‌కేఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పెరిక కుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులు, పింఛన్‌దారులు, పెరిక కులస్తులందరూ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు, పెరిక సంఘం నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు భద్రయ్య, పెరిక కుల సాధన సమితి అసోసియేట్ అధ్యక్షుడు కోట మల్లిఖార్జున్‌రావు, నాయకులు ఉపేందర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వెంకన్న, సుధాకర్, సతీష్, సంపత్, సందీప్ పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలయ్యేలా చూడాలి

- జిల్లా ఎన్నికల అధికారి వెంకటరావు

సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికల్లో మోడల్ కోడ్ పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకటరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి పాల్గొని ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు అమర్చాలన్నారు. సువిధ పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని, అభ్యర్థులు కొన్ని వాహనాల పర్మిషన్లతో మరికొన్ని వాహనాలతో ప్రచారం చేస్తే గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో మౌలిక వసతుల కల్పనపై ఎన్నికల సిబ్బందితో తరచూ సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ మే 2వ తేదీన విడుదల అవుతుందని, నామినేషన్ల స్వీకరణ 9న, పోలింగ్ 27వ తేదీన, కౌంటింగ్ జూన్ 5వ తేదీన ఉంటుందని తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు
జిల్లాలో తాగునీటి ఎద్దడిపై సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్. వెంకటరావు ఆదేశించారు. తాగునీటి ఎద్దడి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మేలోఎండ తీవ్రత దృష్ట్యా జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా మున్సిపల్, మండల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హుజూర్‌నగర్, మేళ్లచెరువు, మఠంపల్లి మండలాల ప్రత్యేక అధికారులు తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సూర్యాపేట పట్టణంలోని 3, 4, 5 వార్డుల్లో కొంతమేర తాగునీటి సమస్య ఉన్నందున ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వర రావు, డీఆర్డీఓ మధుసూదన్ రాజు, ఆర్డీఓ వేణు మాధవ్, డీఎఫ్ఓ సతీష్ కుమార్, సీపీఓ కిషన్, డీఎఫ్ఓ రూపెందర్ సింగ్, డీఈఓ అశోక్, ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాసరాజు, గఫార్ పాల్గొన్నారు.

సాక్షి తెలంగాణ ఎలక్షన్ 2024

ప్రచారంలో ఇంటి భోజనం

రామన్నపేట : భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ తన నిరాడం బరతను చాటు కుంటున్నాడు. ప్రచార సమయం లో ఎవరికి భారం కాకూడదని ఇంటి నుంచి తెచ్చు కున్న భోజనం తిన్నారు. అనంతరం ప్రచారంలో సాగిపోయారు.



ఖర్చుల వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

నల్లగొండ : అభ్యర్థులు చేసే ఖర్చుల వివ రాలను అధికారులు సక్రమంగా నమోదు చే యాలని జిల్లా వ్యయ పరిశీలకుడు కళ్యా ణ్‌కుమార్ దాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ఆయా పార్టీలు ఖర్చు చేసిన వివరాలు, ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియాల్లో వస్తున్న ప్రకట నల ఖర్చును అడిగి తెలుసుకున్నారు. నామినేషన్‌కు ముందు అభ్యర్థులు, పార్టీలు చేసిన ఖర్చు వివరాలను సంబంధిత ఖాతాలో పొందుపరిచామని, నామినేషన్ తర్వాత అభ్యర్థి ఖాతాలో ఆ ఖర్చు వివరాలు నమోదు చేయనున్నట్లు నోడల్ అధికారులు వివరించారు. సమావేశంలో ఎక్స్‌పండేచర్ నోడల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, జిల్లా ఆడిట్ అధికారి జి.శ్రీనివాస్, ఎక్సైజ్ నోడల్ ఆఫీసర్ సతీష్, మీడియా నోడల్ అధికారి కోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణ్‌కుమార్ దాస్

నల్లగొండ బరిలో వీరే..

అభ్యర్థి	పార్టీ
1. అంజయ్య విరిగినేని	బహుజన సమాజ్ పార్టీ
2. కంచర్ల కృష్ణారెడ్డి	భారత రాష్ట్ర సమితి
3. రఘువీర్‌రెడ్డి కుందూరు	కాంగ్రెస్
4. సైదిరెడ్డి శానంపూడి	భారతీయ జనతా పార్టీ
5. జానయ్య నందిపాటి	తెలంగాణ సకలజనుల పార్టీ
6. తలారి రాంబాబు	ధర్మసమాజ్ పార్టీ
7. రచ్చ సుభద్రారెడ్డి	సోషలిస్టు పార్టీ(ఇండియా)
8. వస్కుల మట్టయ్య	మార్కిస్టు కమ్యూనిస్టు ఆఫ్ ఇండియా(యునైటెడ్)
9. కిన్నెర యాదయ్య	స్వతంత్ర
10. కుందారపు శ్రీకాంత్	స్వతంత్ర
11. కుక్కల వెంకన్న	స్వతంత్ర
12. గోలి సైదులు	స్వతంత్ర
13. చొల్లేటి ప్రభాకర్	స్వతంత్ర
14. పానుగోతు లాలసింగ్	స్వతంత్ర
15. పాలిసెట్టి వెంకటేశ్వర్లు	స్వతంత్ర
16. నాగరాజు బండారు	స్వతంత్ర
17. మర్రి నెహెమ్యా	స్వతంత్ర
18. మారం వెంకటరెడ్డి	స్వతంత్ర
19. రమేష్ సుంకరి	స్వతంత్ర
20. రవి పాలకూరి	స్వతంత్ర
21. లింగం కృష్ణ	స్వతంత్ర
22. సిరిశాల శ్రీనయ్య	స్వతంత్ర

భువనగిరిలో..

1. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి	కాంగ్రెస్
2. క్యామ మల్లేష్	బీఆర్ఎస్
3. డాక్టర్ నర్సయ్య బూర	బీజేపీ
4. ఎండీ. జహంగీర్	సీపీఎం
5. ఐతరాజు అంబేద్కర్	బీఎస్పీ
6. ఏమిరెడ్డి రవికిరణ్‌రెడ్డి	స్వతంత్ర
7. అనిల్‌కుమార్	స్వతంత్ర
8. భాషబోయిన లక్ష్మయ్య	స్వతంత్ర
9. బొల్లరాం బాలరాజు	స్వతంత్ర
10. ధరావత్ గోపినాయక్	స్వతంత్ర
11. ఎర్ర సూర్యం	విడుతలై చిరుతైగల్ కట్చీ
12. జంగన సుజాత	స్వతంత్ర
13. కె.కిరణ్‌కుమార్	బహుజన రిపబ్లిక్ సోషలిస్టు పార్టీ
14. కందాడి మైపాల్‌రెడ్డి	తెలంగాణ రిపబ్లిక్ పార్టీ
15. కె.రామరాజు	స్వతంత్ర
16. కె.యాదగిరి	స్వతంత్ర
17. ఎన్.కర్నాకర్‌రెడ్డి	జై భారత్ నేషనల్ పార్టీ
18. కె.లింగస్వామి	ధర్మసమాజ్ పార్టీ
19. కొంగరి మల్లేష్	స్వతంత్ర
20. కె.శ్రీనివాస్	నేషనల్ మహాసభ పార్టీ
21. ఎం.పరమేశ్	స్వతంత్ర
22. ఎం.చందు	స్వతంత్ర
23. ఎం.కృష్ణ	స్వతంత్ర
24. ఎం.గణేష్	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
25. జి.నరేందర్	స్వతంత్ర
26. వి.నరేంద్ర	జై స్వరాజ్ పార్టీ
27. ఎన్.స్వామి	స్వతంత్ర
28. ఎన్.వెంకటస్వామి	బహుజన లెఫ్ట్ పార్టీ
29. పి.రమేష్	బహుజన ముక్తి పార్టీ
30. పూస శ్రీనివాస్	టీఆర్‌పీపీ
31. పి.భిక్షపతి	నేషనల్ నవక్రాంతి పార్టీ
32. సదానందరెడ్డి	పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ
33. టి.మహేందర్	సోషల్ జస్టిస్ పార్టీ
34. మల్లేష్	స్వతంత్ర
35. వి.కృష్ణ	స్వతంత్ర
36. సుభద్రారెడ్డి	సోషలిస్టు పార్టీ
37. టి.రమేష్	ఏలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్ పార్టీ
38. జి.వెంకటయ్య	స్వతంత్ర
36. ఎల్.వెంకటేశ్వర్లు	ప్రజావాణి పార్టీ

అన్ని రైళ్లనూ ఆపాలి

- భువనగిరి రైల్వే స్టేషన్‌లో వసతులు కల్పించాలి
- అవసరాన్ని బట్టి అన్ని రైళ్లలో బోగీల సంఖ్య పెంచాలి

రైల్వే సమస్యలపై 'సాక్షి' పీపుల్స్ ఎజెండా



పీపుల్స్ ఎజెండాలో మాట్లాడుతున్న వివిధ వర్గాల ప్రజలు

పీపుల్స్ ఎజెండా

భువనగిరి : హైదరాబాద్–వరంగల్ రైల్వే మార్గంలో ఉన్న భువనగిరి స్టేషన్ మీదుగా అనేక రైళ్లు రాకపోకలు సాగి స్తున్నాయి. కానీ, ఇక్కడ మాత్రమ కొన్ని రైళ్లే ఆగుతున్నాయి. భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో భువనగిరి, ఆలేరు, జనగాం ఉండగా జన గాం స్టేషన్‌లో నిలిపే రైళ్లు భువనగిరిలో ఆపడం లేదు. దీం తో వివిధ ప్రాంతాల నుంచి రైళ్లలో భువనగిరికి వచ్చేవారు హైదరాబాద్ లేదా జనగాంలో దిగి ఇక్కడికి వస్తున్నారు. జిల్లాలో యాదాద్రి క్షేత్రం, భువనగిరి ఖిలా, కొలనుపాక వం టి పర్యాటక ప్రాంతాలు ఉండటంతో నిత్యం వేలాది మంది ఇక్కడికి వస్తుంటారు. కానీ, ప్రయాణికుల సంఖ్యకు అనుగు ణంగా రైళ్లు మాత్రం ఇక్కడ ఆపడం లేదు. రాయగిరి వరకు ఎంఎంటీఎస్ మంజూరైనా ఇప్పటి వరకు పనులు ప్రారం భం కాలేదని వివిధ వర్గాల ప్రజలు అంటున్నారు. సోమ వారం 'సాక్షి' ఆధ్వర్యంలో భువనగిరిలోని పెన్షనర్స్ భవనం లో 'రైల్వే సర్వీసులు–ప్రయాణికుల ఇబ్బందులు' అనే పీపుల్స్ ఎజెండాపై నిర్వహించిన సదస్సు తమ అభిప్రాయా లను వెల్లడించారు. రైలు ప్రయాణికుల సమస్యలను పరిష్క రించే వారికే ఈసారి ఓటు వేసేస్తామని అంటున్నారు. వారి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి...

క్యాంటిన్ ఏర్పాటు చేయాలి



భువనగిరి రైల్వే స్టేషన్‌లో క్యాంటిన్ ఏర్పాటు చేయాలి. సీనియర్ సిటిజన్స్‌కు రైలులో ప్రయాణించేందుకు సబ్సిడీ ఇవ్వాలి. ఏపీ రాష్ట్రం నుంచి వచ్చేవారు భువనగిరిలో దిగేం దుకు రైలు నిలిపే సౌకర్యం కల్పించాలి. బీబీనగర్‌లో కూడా ఎక్స్‌ప్రెస్ రైల్లు ఆపాలి.

– కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రిటైర్డ్ అధికారి, భువనగిరి

ఎంఎంటీఎస్ పనులు త్వరగా పూర్తిచేయాలి



రాయగిరి వరకు ఎంఎంటీఎస్ రైలు మార్గం మంజూరైనా ఘట్‌కేసర్ వరకు పనులు చేశారు. అక్కడ నుంచి మిగతావి పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. త్వరితగతిని ఎంఎంటీఎస్ పనులు పూర్తి చేయాలి. భువనగిరిలో పద్మావతి రైలును ఆపాలి.

– శ్రీనివాస్‌గుప్తా, విద్యావంతుడు, భువనగిరి

జనరల్ బోగీల సంఖ్య పెంచాలి



హైదరాబాద్ నుంచి రాత్రి సమయంలో వచ్చే రైళ్లను భువనగిరిలో ఆపాలి. భువనగిరి రైల్వే స్టేషన్‌లో మూత్ర శాలలుసరిగా లేవు, వికలాంగులకు వీల్ చైర్లు ఇవ్వడం లేదు. స్టేషన్‌లో ఉన్న బ్రిడ్జిని అర్బన్ కాలనీ వరకు పెంచాలి. భువనగిరి మీదగా వెళ్తున్న రైళ్లకు జన రల్ బోగీలు పెంచాలి.

– కొత్త నర్సింహస్వామి, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు, భువనగిరి

రైల్వే స్టేషన్లలో వసతులు కరువు



భువనగిరి రైల్వే స్టేషన్లలో వసతులు సరిగా లేవు. స్టేషన్ ఆవరణం అప రిశుభ్రంగా ఉంటుంది. రైల్వే ప్రయా ణికులు పెరుగుతున్నందున భువన గిరి రైల్వే స్టేషన్‌లో వసతులు కల్పిం చాలి. స్టేషన్ సమీపంలోని కాలనీలకు వెళ్లాలంటే గేటు సమస్యగా ఉంది. ఇక్కడ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి.

– రేఖల ఆనంద్, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి, భువనగిరి

స్లీపర్ కోచ్‌లను తక్కువ చేసి ఏసీ కోచ్‌లు పెంచుతున్నారు



హైదరాబాద్–వరంగల్ రైలు మార్గంలో నడిచే రైళ్లలో స్లీపర్ కోచ్‌లను తగ్గించి ఏసీ కోచ్‌లను పెంచతున్నారు. దీనివల్ల సామాన్యులు ఎక్కువ సంఖ్యలో రైళ్లలో ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. వెం టనే స్లీపర్ కోచ్‌లను పెంచాలి. తిరుపతి, శబరి రైళ్లనూ ఆపాలి.

– పడకంటి సందీప్, ప్రయాణికుడు, భువనగిరి

జోనల్ మేనేజర్ సమావేశం ఏర్పాటు చేయాలి



నిబంధనల ప్రకారం ప్రతి జోన్ పరిధిలో మేనేజర్లు ప్రతి మూడు నెలల కోసారి సమావేశాలు ఏర్పాటు చేయాలి. సమావేశంలో ప్రయాణికుల సమస్య లు, మౌలిక వసతుల కల్పన వంటి వాటిపై చర్చించాలి. సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కార మార్గాలు చూపాలి.

– బట్టు రాంచంద్రయ్య, దళిత ఐక్య వేదిక నేత, భువనగిరి

భువనగిరి స్టేషన్‌ను జంక్షన్‌గా మార్చాలి



భువనగిరి రైల్వే స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు నిత్యం 3,500 మంది ఉపాధి కోసం, 1,200 మంది విద్యా ర్థులు విద్య కోసం హైదరాబాద్‌కు వెళ్తుంటారు. అలాగే యాదాద్రి క్షేత్రా నికి వేలాది మంది వస్తుంటారు. ఈ క్రమంలో భువన గిరి రైల్వే స్టేషన్‌ను ఆధునీకరించి జంక్షన్ మార్చాలి.

– పగడాల జలంధర్‌రెడ్డి, విద్యావంతుడు, భువనగిరి

నగదు, మద్యం పట్టివేత

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికలో నేపథ్యంలో మండల కేంద్రంలోని తొర్రూర్ చౌరస్తా వద్ద సోమవారం స్థానిక పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెం దిన ఏనుగు నరేందర్‌రెడ్డి వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.2,80,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మండలం లోని ఆరూర్ వద్ద ఓ వ్యక్తి నుంచి రూ.5వేల విలువ గల మద్యం స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు, నగదు ట్రెజరరీకి తరలించినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

రామన్నపేటలో రూ.2.50లక్షలు..

రామన్నపేట : ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును రామన్న పేట పోలీసులు పట్టుకున్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలోని సిరిపురం చౌరస్తాలో స్థానిక పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మహేష్ అనే వ్యక్తి రామన్నపేట నుంచి వలిగొండ వైపు బైక్‌పై వెళ్తుండగా పోలీసులు నిలిపి తనిఖీ చేశారు. అతడి వద్ద రూ.2.50లక్షలు నగదు పట్టుబడినట్లు తెలిపారు. ఈ నగదును స్వాధీనం చేసుకొని నల్లగొండ డీటీఓలో జమ చేసినట్లు ఎస్ఐ మల్లయ్య తెలిపారు.

అందరికీ ఒకేసారి గుర్తులు కేటాయించాలి

భువనగిరి టౌన్: లోక్‌సభ బరిలో ఉన్న అభ్యర్థులందరికీ ఒకేసారి గుర్తు లు, సీరియల్ నంబర్లు కేటాయించాలని స్వతంత్ర అభ్యర్థి వేముల నరేం ద్రదాస్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతి పత్రం సమర్పిం చారు. ప్రధాన పార్టీలకు ముందస్తుగా సీరియల్ నంబర్లు కేటాయిండం 14ను ఉల్లంఘించినట్లు అవుతుందన్నారు. నామినేషన్ల ఉపసంహారణ సందర్భంగా కొందరికి గుర్తులు, సీరియల్ నంబర్లు బహిర్గత పరిచి మరికొందరికి చెప్పకపోవడం సరికాదన్నారు.

అక్రమ రవాణా అరికట్టేందుకే చెక్‌పోస్టులు

సూర్యాపేట : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం, డ్రగ్స్ లాంటి అక్రమ రవాణాను నిరోధించేందుకు అంత రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల వెంట ఇంటి గ్రేటెడ్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు. సోమవారం సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 65 హైదరాబాద్–విజయవాడ హైవే టేకుమ ట్ల వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు ఆయన పరిశీలించి మాట్లాడారు. డ్రగ్స్ నివారణలో భాగంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్‌తో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రోలెక్స్ డాగ్ నార్కోటిక్ డ్రగ్స్‌ను గుర్తించడంలో నైపుణ్యం కలిగింద న్నారు. గతంలో ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ చూపి నార్కోటిక్ విభాగంలో రోలెక్స్ బహుమతి పొందిందన్నారు.



రోలెక్స్ (డాగ్)తో తనిఖీ చేస్తున్న పోలీసులు

శాంతియుత ఎన్నికలకు సహకరించాలి

నల్లగొండ: శాంతి యుత ఎన్నికలకు సహకరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ కోరారు. నామినేషన్ల ఉపసంహ రణ అనంతరం సోమ వారం ఆయన నల్ల గొండ లోక్‌సభ నియోజకవర్గం బరిలో ఉన్న అభ్యర్థుల తో కలెక్టరేట్‌లో సమావేశమై మాట్లాడారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిం చినట్లు మా దృష్టికి తెస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నల్లగొండ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ నల్లగొండ లోక్‌సభ స్థానానికి మొత్తం 22 మంది పోటీలో ఉండగా వారికి గుర్తులు కేటాయించి నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మనోజ్‌కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ, పక్కన కలెక్టర్ హరిచందన

కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలి

- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వీహెచ్‌పీ నాయకులు

భువనగిరి : భువన గిరిలో ఈ నెల 25న జరిగిన కార్నర్ మీటింగ్ లో మాజీ సీఎం కేసీఆర్.. హిందూ సం ప్రదాయాలను అవమా నించే విధంగా వ్యాఖ్యలు చేశారని, ఆయన పై చర్యలు తీసు కోవాలని కోరుతూ సోమవారం విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి తోట భానుప్రసాద్ భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన వెంట విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం, కోశాధికారి చామ రవీందర్, నాయకులు వేణు, మల్లికార్జున్, ప్రసాద్, మేకల భానుప్ర సాద్, శ్రవణ్‌కుమార్, నవీన్, శ్రీనివాస్ ఉన్నారు.



ఫిర్యాదు చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

'న్యాయ'మైన మద్దతు కోసం..



ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లా కోర్టులో న్యాయవాదులను కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

వేర్వేరు చోట్ల ఏటీఎంలలో చోరీకి యత్నం

- గ్యాస్‌కట్టర్‌తో కట్ చేస్తుండగా ఎగిసిన నిప్పురవ్వలు
- గుడిబండలో కాలిబూడిదైన రూ.8.12లక్షల నగదు
- చౌటుప్పల్‌లో సైరన్ మోగడంతో పారిపోయిన దుండగులు



కోదాడరూరల్ : ఏటీఎంను పరిశీలిస్తున్న ఎస్ఐ అనిల్‌రెడ్డి

కోదాడరూరల్ : ఏటీఎంలో ఓ దుండగుడు చోరీకి యత్నించిన ఘటన ఆదివారం అర్ధరాత్రి మండల పరిధిలోని గుడిబండలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో గల యూనియన్ బ్యాంక్ ఏటీఎంలోకి వెళ్లిన దుండగుడు సీసీ కెమెరాల్లో కనిపించకుండా వెంట తెచ్చు కున్న గ్యాస్‌కట్టర్‌తో సీసీ కెమెరాలను ధ్వంసం చేశాడు. అనం తరం నగదును తీసుకునేందుకు గ్యాస్‌కట్టర్‌తో ఏటీఎం మిషన్ కట్ చేస్తుండగా నిప్పురవ్వలు పడి మిషన్‌లో ఉన్న రూ.8.12ల క్షల నగదు కాలిబూడిదయ్యాయి. ఈ సంఘటనపై బ్రాంచ్ మేనే జర్ రమావత్ నాగునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా ఈ సంఘ టన శనివారం రాత్రి జరిగిందని, ఆదివారం ఉదయం వెలుగు లోకి వచ్చినా సెలవు కావడంతో సోమవారం హైదరాబాద్ నుం చి టెక్నీషియన్ వచ్చి మిషన్ ఓపెన్ చేసిచూడగా నగదు కాలిపోయి ఉన్నట్లు తెలిపారు.

చౌటుప్పల్‌లోని ఇండియన్ బ్యాంక్ ఏటీఎంలో..

చౌటుప్పల్ : పట్టణంలోని ఓ ఏటీఎంలో ఆదివారం అర్ధరాత్రి దుండగులు చోరీకి విఫలయత్నం చేశారు. సైరన్ మోగడంతో పారిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదురుగా, తహసీల్దార్ కార్యాల యానికి వెళ్లే దారిలో ఉన్న ఇండియన్ బ్యాంకు ఏటీఎం వద్దకు అర్ధరాత్రి దాటాక నలుగురు దుండగులు కారులో చేరుకుని పక్కన పార్క్ చేశారు. ఏటీఎంలో సెక్యూరిటీగార్డు లేకపోవడం తో కారులో నుంచి ఓ దుండగుడు దిగి ఏటీఎంలోకి వెళ్లాడు. మిషన్‌ను తెరిచే ప్రయత్నంలో అందులోని అలారం మోగింది. అదే అలారం హెడ్ ఆఫీస్‌కు సైతం అనుసంధానంగా ఉండడం తో అక్కడ విధుల్లో ఉన్న ఉద్యోగులు, సిబ్బంది అప్రమత్తమ య్యారు. వారంతా అప్రమత్తమవుతున్న విషయం ఏటీఎంలోని పరికరాల ద్వారా దుండగుడికి వినిపించడంతో నిందితుడు వెం టనే భయటకు వచ్చి కారెక్కి పారిపోయాడు. సమాచారం అం దుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఏటీఎంలోని సీసీకెమెరాలు, స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐలు మైసుద్దీన్, యాదగిరి తెలిపారు.

పోచంపల్లిని సందర్శించిన ఎన్ఐఆర్డీ విద్యార్థుల బృందం

భూదాన్‌పోచంపల్లి : చేనేత పరిశ్రమ తీరుతెన్నులను పరిశీలిం చేందుకు హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్డీ)కి చెందిన 35మంది విద్యార్థుల బృందం సోమ వారం పోచంపల్లిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు చేనేత సహకార సంఘం, చేనేత గృహాలను సందర్శించి అక్కడ మగ్గాలపై తయారవుతున్న ఇక్కత్ వస్త్రాలు, చీరలతో పాటు నూలు వడకడం, చిటికి కట్టడం, డిజైనింగ్, రంగులద్దే ప్రక్రియ లను పరిశీలించారు. పోచంపల్లి ఇక్కత్‌కు జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో ఉన్న గుర్తింపు, ఆన్‌లైన్ మార్కెటింగ్ సౌకర్యా లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్ఐఆర్డీ అధ్యాపకు రాలు హైమావతి మాట్లాడారు. ఎన్ఐఆర్డీలో రూరల్ డెవల ప్‌మెంట్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న వివిధ రాష్ట్రాలకు చెందిన 35మంది విద్యార్థులు 'రూరల్ మార్కెట్స్ అండ్ రూరల్ మార్కెటింగ్' అనే కోర్సులో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చినట్లు తెలిపారు. వారి వెంట ప్రొ ఫెసర్ దేవిప్రియ, ప్రాజెక్ట్ అసిస్టెంట్ మాధవ ఉన్నారు.



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

హోరాహోరీగా సాగుతున్న ఎడ్ల పందేలు

మఠంపల్లి : మండల కేంద్రంలోని శుభవార్త చర్చి తిరనాళ్లను పురస్కరించుకుని శుభోదయ యువ జన సంఘం ఆధ్వర్యంలో స్థానిక వీవీహైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందేలు సోమవారం నాలుగోరోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సీనియర్స్ గిత్తల విభాగంలో నిర్వహించిన పోటీల్లో ప్రకాశం జిల్లా, కృష్ణా, పల్నాడు, గుంటూరు, సూర్యాపేట, నల గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన సుమారు 7జతల గిత్తలు పోటీలో తలపడ్డాయి. అర్ధరాత్రి వరకు పోటీలను ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహించారు. విజేతలైన ఏడు జతల గిత్తలకు మంగళవారం బహుమతులు అందజేయనున్నట్లు శుభోదయ యువజన సంఘం అధ్యక్షుడు గాదె జయభారత్ రెడ్డి తెలిపారు. కృష్ణా జిల్లా పెనుమత్స గ్రామానికి చెందిన రాధాకృష్ణ అంపైర్, వ్యాఖ్యాతగా వ్యవహ రించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లూర్దుమా రెడ్డి, బాలరెడ్డి, గాలి చిన్నపురెడ్డి, బోయపాటి ఆం తోనిరెడ్డి, టీఆర్ బాలశౌరెడ్డి, గోపు ఆనందరెడ్డి, విక్ట ర్‌రెడ్డి, లూర్దురెడ్డి,, ఆదూరిశౌరెడ్డి, జార్జిరెడ్డి, బాల రెడ్డి, శుభోదయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బండ లాగుతున్న ఒంగోలు గిత్తలు

నేరేడుచర్ల వాసికి తైక్వాండోలో గోల్డ్‌మెడల్

నేరేడుచర్ల : హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన ఓపెన్ తైక్వాండోలో చాంపియన్ షిప్ –2024 అండ ర్–25 కిలోల విభాగంలో నేరేడుచర్లకు చెందిన గమన్‌రెడ్డి గోల్డ్‌మెడల్ సాధించారు. ఇప్పటి వరకు గమన్‌రెడ్డి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 3 గోల్డ్‌మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్ సాధించారు. 2024లో నేపాల్, శ్రీలం క, అర్జెంటీనాలో జరగ బోయే ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్నాడు. ఈ సందర్భంగా గమన్‌రెడ్డిని తల్లిదండ్రులు ఉదయ్‌కుమార్‌రెడ్డి– శోభనలతో పాటు తదితరులు అభినందించారు.



గుప్తనిధుల తవ్వకాల కోసం యత్నం

నాగారం : మండలంలోని ఫణిగిరి బౌద్ధక్షేత్రం పక్కనే ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం లో వద్ద సోమవారం కొందరు గుర్తుతెలియని దుం డగులు గుప్తనిధుల కోసం తవ్వకాలకు ప్రయత్నిం చారు. దీంతో వారిని గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన 8మంది దుండగులు ఫణి గిరిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వద్ద గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపేందుకు ఉదయం 11గంటల సమయంలో సామగ్రితో వచ్చారు. వారిని గమనించిన ఆలయ పూజారి కూరేశం సంతోష్‌కుమార్ గ్రామస్తులకు సమా చారం ఇవ్వడంతో గ్రామస్తులు ఆలయం వద్దకు చేరుకొని వారిని పట్టుకున్నారు. ఈ విషయంపై ఆలయ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.వెంకట్‌రెడ్డి తెలిపారు.



పోలీసుల అదుపులో నిందితులు

నాలుగు నెలలుగా రెక్కి..

గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపేందుకు మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి గత నాలుగు నెలలుగా రెక్కి నిర్వహిస్తున్నట్లు గ్రామ స్తులు వెల్లడించారు.